జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
బుధవారం 6 నవంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి:

### - అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. తపస్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చౌక్ వద్ద చేపట్టిన శాంతియుత దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల 4 డీఏలు, ఏరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. అలాగే పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, బద్రీనాథ్, సుదర్శన్, జిల్లా, ఆయా మండల బాధ్యులు పాల్గొన్నారు. అలాగే నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్, న్యాయవాదులు సంఘీభావం తెలిపారు.

# ట్రాఫిక్ నియంత్రణపై ఉన్నత అధికారులతో
# సమీక్షా నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




**- ట్రాఫిక్ నియంత్రణకై కూరగాయలు అమ్ముకునే వీధి వర్తకులకు రైతు బజారులో స్టాల్స్ కేటాయించాలి**

**- నగరంలో చెత్త సేకరణలో మున్సిపల్ నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదు, నగరంలో ఫుట్ పాత్ ను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వాటిని వెంటనే తొలగించాలని**

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకై అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిన నేను లేపిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మున్సిపాల్ కమిషనర్ దిలీప్ కుమార్ , ట్రాఫిక్ ఏసీపీ నారాయణలతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.నగరంలో విచ్చలవిడిగా ఫుట్ ఫాత్ నిర్మాణాలు కబ్జాలు చేయడం వలన ట్రాఫిక్ నియంత్రణ కావడం లేదని తక్షణమే అక్రమ నిర్మాణాలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను, ట్రాఫిక్ ఏసీపీని ఆదేశించడం జరిగింది.నగరంలో రోడ్లపై కూరగాయలు, తోపుడు బండ్లతో వ్యాపారాలు కొనసాగించడం వలన అత్యవసర సమయాల్లో అంబులెన్సు కూడా వెళ్ళలేని పరిస్థితి ఉందని వీధి వ్యాపారాలు చేసుకునే వారిని తక్షణమే రైతు బజారులోకి మార్చాలని అధికారులను ఆదేశించారు. నగరంలో పలు చోట్ల చెత్త వ్యర్థలను సరిగా తొలగించడం లేదని మార్కెట్ వంటి పరిసరాలలో కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయి ఉండటం వల్ల, డ్రైనేజీ వ్యర్థలను పూర్తిగా తొలగించని కారణంగా ప్రజలు అనారోగ్య బారిన పడాల్సి వస్తుందని ఇలాంటివి పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు ప్రతేక చొరవ తీసుకోవాలన్నారు.నగర అభివృద్ధికి, నాయకులు,ప్రజలు అధికారులు అందరు సమన్వయంతో పని చేయాలనీ సూచించారు.ఈ కార్య ఓక్రంలో ట్రాఫిక్ సీఐ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను
# పరిశీలించిన అదనపు కలెక్టర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, నవంబర్ 05 : భీంగల్ మండలం బడా భీంగల్, చెంగల్, బాబాపూర్, పల్లికొండ తదితర గ్రామాలలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంటదివెంట జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.



# కులగణన పక్కాగా నిర్వహించాలి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :** కులగణన పక్కాగా నిర్వహించాలని, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకట్రాములు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో అయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా కూడా పక్కాగా చేపట్టాలన్నారు. సమావేశంలో కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, కమిటీ సభ్యులు నర్రకళ, చంద్రకాంత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 6 నుంచి చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లకు, సిబ్బందికి శిక్షణ కూడా అందజేశారు. మంగళవారం డివిజన్ల వారీగా విధులు నిర్వహించే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ల తుది జాబితాను ప్రకటించారు. ఆర్మూర్ డివిజన్లో 946 మంది, బోధన్ డివిజన్లో 563 మంది, నిజామాబాద్ డివిజన్లో 758 మంది ఎన్యుమరేటర్లను నియమించారు. అలాగే ఆర్మూర్ లో 110, బోధన్ లో 72, నిజామాబాద్ లో 86 మంది సూపర్వైజర్లను నియమించారు. ఆర్మూర్, బోధన్, నిజామాబాద్, భీమ్ గల్ మున్సిపాలిటీల వారీగా కూడా సిబ్బందిని సిద్ధం చేశారు.

# చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** డ్రెయినేజీలను పరిశుభ్రం చేసిన తర్వాత చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని కమిషనర్ దిలీప్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నగరంలోని కంఠేశ్వర్, ఆటోనగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్తను మున్సిపల్ వాహనంలోనే వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు. ఇకపై నగరంలో ఎక్కువ రోజులు ఎక్కడ చెత్త కనిపించినా ఊరుకునేది లేదని చెప్పారు.

# మెడికల్ షాపులో చోరి

## - ఐదు లక్షల నగదు అపహరణ
## - డివిఆర్ ను ఎత్తుకేళ్లిన దోంగలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ నగరంలో దొంగలు రెచ్చిపోయారు. అత్యంతరద్ది ప్రాంతమైన సరస్వతినగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ ల్ జాయింట్ మెడికల్ కౌంటర్ లో చోరికి పాల్పడ్డారు. పాత అర్డిఓ కార్యాలయం ఎదురుగా గల ప్రసాద్ పిల్లల ఆసుపత్రి అనుబంధ వర్నియా పార్మసీలో సోమవారం రాత్రి దొంగలు చోరి చేశారు. షట్టర్ తాళాలు పగుల గొట్టి కౌంటర్ లో ఉన్న 5 లక్షల నగధు ను చోరి చేశారు. చోరి జరిగిన ప్రాంతంలో ఉన్న సిసి టివి డివిఆర్ తో పాటు తాళాలు కుడా ఎత్తుకేళ్లారు. ఈ సంఘటన మంగళవారం ఉదయం వెలుగు చూసింది. మెడికల్ లో రూ.5 లక్షలు ఉంటాయా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నగరంలొ అత్యంత రద్దీ ప్రాంతంలో చోరి పోలిస్ ల భద్రత వైఫల్యంను, యాజమాన్యం నిర్లక్ష్యం కోట్టోచ్చినట్లు కనబడుతున్నాయి. ఘటన స్థలాన్ని ఒకటవ టౌన్ పోలీసులు పరిశీలించారు.



# అదిక ధరలు అదుపు చేయలేక కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతుంది

## - సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటిని అదుపు చేయలేక కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేయడంతో పాటు కార్పొరేట్ కంపెనీలకు వర్తస్ పలుకుతున్నారని ఫలితంగా పేద, మధ్యతరగతి ప్రజల రోజురోజుకు పెరుగుతున్నాయని ఈరోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అమ్మ పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల విత్తనాలు పెరగకపోవటంతో పాటు ప్రజల ఆదాయాలు పెరగకుండా ఉపాధి కల్పించకుండా ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరుగుతాయని ఆయన అన్నారు. సమస్యలను ప్రశ్నిస్తే విద్రోహులుగా చిత్రీకరిస్తూ ఆచారం చేస్తున్నారని అన్నారు. మరొకవైపు కార్పొరేట్ కంపెనీల ఆదాయాలు రోజురోజుకు పెరిగిపోతూ ప్రపంచంలోనే అత్యంత కుబేరులుగా తయారవుతున్నారని వీటి మూలంగా పేద, ధనిక వ్యత్యాసాలు పెరిగిపోయి సమాజంలో అశాంతి తుందని ఆయన విమర్శించారు. ఈ వ్యత్యాసాలను తగ్గించడానికి ప్రజా సంక్షేమం కోసం నిధులను కేటాయించటం తో పాటు ఉపాధి అవకాశాలను పెంచటానికి, కార్మిక వర్గం వేతనాలు కనీస అవసరాలు తీరే విధంగా నిర్ణయించటానికి ఐక్య పోరాటాలకు సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, సిఐటియు నాయకులు గణేష్ , కార్తీక్ ,సందీప్ బుచ్చన్న, మరియు గంగారం నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి



## - ఐడీసీఎంస్ ఛైర్మన్ తారాచంద్ నాయక్ వెల్లడి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ రూరల్ :**వరిధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని ఉమ్మడి జిల్లా ఐడీసీఎంస్ ఛైర్మన్ తారాచంద్ నాయక్ అన్నారు. మంగళవారం డిచ్పల్లి మండలంలోని కమలాపూర్, మిట్టపల్లి సొసైటీ పరిధిలోని వరి కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. వరికి రూ.500 బోనస్ వస్తుందని రైతులు దళారులకు ధాన్యం విక్రయించవద్దన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూలసాని శ్రీనివాస్, ఐడీసీఎంస్ డైరెక్టర్ న్యాయ రాజేశ్వర్, డిచ్పల్లి సొసైటీ ఛైర్మన్ రామచంద్ర గౌడ్, రాంపూర్ సొసైటీ ఛైర్మన్ గంగారం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.